కాంతులమయంగా కార్తీకపౌర్ణమి

- తెల్లవారుజాము నుంచే మొదలైన పూజలు
- ఆలయాలకు క్యూ కట్టిన భక్తులు
- కార్తీక దీపాలతో కళకళ



మణుగూరురూరల్: ధ్వజస్తంభం వద్ద భక్తుల పూజలు



అన్నపురెడ్డిపల్లి: ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



మణుగూరురూరల్: శివుడి దర్శనానికి బారులు తీరిన భక్తులు

మణుగూరురూరల్: మండల వ్యాప్తంగా కార్తీకపౌర్ణమి వేడుకలను ప్రజలకు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో ఇంటిల్లిపాది తెల్లవారుజామునే నిద్రలేచి ఇళ్లవాకిళ్లను శుభ్రం చేసుకుని గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. నూతన వస్త్రాలు ధరించారు. అనంతరం సమీపంలోని శైవక్షేత్రాలకు వెళ్లి ఆ మహాశివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరమశివుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. మండలంలోని శివలింగాపురం శ్రీనీలకంఠేశ్వరస్వామి, గుట్టమల్లారం ఉమారామలింగేశ్వరస్వామి, కొండాయిగూడెంలోని శ్రీవైద్యనాదలింగేశ్వరస్వామి, అశోక్‌నగర్ భవానిశంకర, పీవీకాలనీ శ్రీచక్రసహిత ఉమారామలింగేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. కార్తీక పౌర్ణమి ఘడియలు మధ్యాహ్నం వరకు ఉండడంతో మహిళలు ఆలయ ప్రాంగణాల్లో కార్తీక దీపాలను వెలిగించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించారు. భక్తులకు సౌకర్యార్థం ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి ఆలయంలో కార్తీక సోమవారంను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం వేకువజామునుండే శివాలయంలో రుద్రాభిషేకాలు, అర్చనలు, దూపదీప నైవేథ్యాలు నిర్వహించారు. ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి సందర్శనకు విచ్చేయగా, ఆలయ ప్రాంగణమంతా శివనామ స్మరణతో మారుమోగిపోయింది. ఆలయ ప్రాంగణంలో మహిళలు, యువతులు కార్తీక దీపాలు వెలిగించి, భక్తితో పరవశించిపోయారు. ఆలయ ప్రాంగణంలో గల పుట్టలో పాలు పోసి, నైవేథ్యాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ మేనేజర్ రమణ ప్రత్యేక ఏర్పాట్లను చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

గుండాల: కార్తీక పౌర్ణమిని పుస్కరించుకుని సోమవారం గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున్నే మహిళలు కార్తీక స్నానాలు ఆచరించి, ఉపవాస దీక్షలతో ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానిక ఆలయాల్లో పూజలు, అర్చనలు చేశారు. నాగదేవతకు పుట్టలో పాలు పోసి, కార్తీక దీపాలు వెలుగించి స్థానిక కిన్నెరసాని నదిలో వదిలారు. దీపారాధన కార్యక్రమంతో మండల కేంద్రంలోని శివాలయం, రామాలయం, పడుగోనిగూడెంలో రామాలయం, కాచనపల్లిలో వెంకటేశ్వర స్వామి, ఆళ్లపల్లిలో రామాలయాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కరకగూడెం: మండల వ్యాప్తంగా సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు బుర్దారం గ్రామ అటవీ ప్రాంతంలో గల శ్రీ సమ్మక్క–సారలమ్మ ఆలయ ఘట్టు జాతర వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల, బండిరేవు, సీతారాంపురం, నర్సాపురం గ్రామాల్లోని శివాలయాలతో పాటు లక్ష్మీనగరం, దుమ్ముగూడెం గ్రామాల్లోని ఆలయాల్లో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో వేకువ జామునుండే భక్తుల రాకతో కోలహాలంగా మారాయి. భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించి అభిషేకాలను నిర్వహించారు. మహిళలు పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల వద్ద దీపాలను వెలిగించారు. అలాగే కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని ప్రజలు పుట్టల దగ్గర పూజలను నిర్వహించి పాలు పోశారు.



మణుగూరుటౌన్: శివాలయం వద్ద క్యూలో వెళ్తున్న భక్తులు



దుమ్ముగూడెం: గోదావరి ఒడ్డున పూజలు

మణుగూరుటౌన్: కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో మండలంలోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. కాకతీయుల కాలం నాటి పాత మణుగూరులోని నీలకంఠేశ్వరాలయానికి, పీవీకాలనీలోని శివలయాలకు భక్తులు హాజరై ఈశ్వరుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

తెల్లవారుజామునే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తులసీ చెట్టుకు పూజలు చేసి దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లోని పుట్టల్లో పాలుపోసి, ప్రసాదాన్ని ఉంచి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

క్లుప్తంగా

స్లిప్పులు పంపిణీకి ప్రత్యేక శిబిరం



స్లిప్పుల కోసం వచ్చిన ఓటర్లు

అశ్వారావుపేటరూరల్: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ తేదీ గడువు సమీపంచడంతో ఓటర్లకు సోమవారం ఓటు సిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటికే ఇంటింటికీ పోల్ స్లిప్‌లను సిబ్బందిచేత పంపిణీ చేయగా.. ఇంకా చాలా మందికి అందలేదనే విమర్శలు తలెత్తడంతో అశ్వారావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో బీఎల్‌వోల ఆధ్వర్యంలో ఓటర్లకు సిప్పులను అందించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

భళా ఆలోచన!

అశ్వారావుపేటరూరల్: పక్షుల నుంచి పంటలు కాపాడుకునేందుకు రైతన్నలు వినూత్నంగా ఆలోచిస్తున్నారు. వృథాగా, అందుబాటులో ఉండే వస్తువులనే పంటకు రక్షణకు వినియోగిస్తూ ఔరా అనిపిస్తున్నారు. అశ్వారావుపేట మండలం పండువారిగూడెం–అనంతారం మార్గంలో ఓ రైతు వేరుశెనగ పంటను సాగు చేస్తున్నాడు. పంటను కాపాడుకోవడానికి పొలం వద్ద ఖాళీ పురుగుల మందు డబ్బాలు, మద్యం సీసాలను కొమ్మలు ఉన్న కర్రకు తగిలించారు. దాంతో గాలి వీచినపుడు ఖాళీ డబ్బాలు, సీసాలు ఊగుతూ శబ్దాలు సృష్టిస్తున్నాయి. తద్వారా పక్షులు బెదిరిపోతుంటాయి.



కొమ్మల కర్రకు పెట్టిన ఖాళీ సీసాలు

ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతి



ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మణుగూరురూరల్: ఈ నెల 30వ తేదీన పినపాక నియోజకవర్గంలో జరిగే ఎన్నికల్లో మణుగూరు ఏరియాలోని సింగరేణి, ఓబీ, బీటీపీఎస్, ఇతర పరిశ్రమల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వేతనంతో కూడిన సెలవుదినం ప్రకటించాలని కోరుతూ సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో పినపాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని బీజేపీ నాయకులు లింగంపల్లి రమేష్, కట్టా నారాయణమూర్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా..



ప్రచార వాహనంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న పాదెం వీరయ్య



ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

భద్రాచలం: ఈ నెల 30వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య కోరారు. సోమవారం భద్రాచలం పట్టణంలో ప్రచార యాత్ర నిర్వహించారు. భద్రాచల పట్టణంలో సుభాష్ నగర్, శాంతినగర్ మెడికల్ కాలనీ, ఎస్ఆర్ఎస్ కాలనీ, రాజరాజేశ్వరి టెంపుల్ ఏరియా, ఇండస్ట్రియల్ ఏరియా, కొత్త కాలనీ, అశోక్ నగర్ కాలనీలలో ప్రజలందరికీ అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచార యాత్ర కొనసాగించారు. ప్రతీ ఏరియాలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ద్వారా ప్రజలతో మాట్లాడారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో భద్రాచలాన్ని, భద్రాచల రామాలయాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని, రామాలయాన్ని అభివృద్ధి చేసేందుకు మరో రామదాసు లాగా, ఆంజనేయ స్వామి లాగా రామునికి, భద్రాచలం ప్రజలకు సేవ చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని పలువురు బీఎస్పీ నాయకులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పొదెం వీరయ్య వారికి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరం కలిసి భద్రాద్రి అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నరేష్, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, సత్యలింగం, సుధీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు అంతం పలకాలి



బూర్గంపాడు: ప్రజలకు నమస్కరిస్తున్న పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపాడు: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పినపాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ అరాచక పాలనకు అంతం పలకాలని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ఓటర్లను కోరారు. మండలంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం విస్తృతంగా సాగింది. పార్టీ కార్యకర్తలు, నాయకులు మోటారు సైకిళ్లతో భారీ ర్యాలీగా ప్రచారం చేపట్టారు. ఇరవెండి, మోతె, సారపాక, నాగినేనిప్రోలు, బూర్గంపాడు, మోరంపల్లిబంజర, లక్ష్మీపురం, పినపాక పట్టీనగర్ గ్రామాల మీదుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా సభలలో పాయం మాట్లాడుతూ.. పేదలకు మేలు జరగాలంటే కాంగ్రెస్‌ను తప్పకుండా గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. పినపాక నియోజక వర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆగడాలకు అడ్డుకట్ట వేసి ప్రజలకు అండగా ఉంటానన్నారు. కార్యక్రమాల్లో టీపీసీసీ ఎన్నికల ప్రచార కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనయుడు పొంగులేటి హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొని యువతను ఉత్సాహపరిచారు. పాయం గెలిపించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ ఎన్నికల ప్రచార సభలలో కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ నాయకులు బట్టా విజయ్‌గాంధీ, మారం వెంకటేశ్వరరెడ్డి, పోటు రంగారావు, చెన్నం సత్యనారాయణ, చెన్నం సూర్యప్రసాద్, జక్కం బలరామ్, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండాల: సీపీఐ, టీడీపీ, టీజేఎస్ పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు హస్తం గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. ఈ మేరకు సోమవారం గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముత్యమాచారి, ఈసం పాపారావు, ఎస్‌కె. ఖదీర్, వాజీద్, కిరణ్, దారా అశోక్, అబ్దుల్‌నబి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

అశ్వాపురం: మండల పరిధిలోని ఆనందాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ ఊసా అనిల్‌కుమార్, సర్పంచ్ ఊసా జ్యోతి దంపతులు, ఉపసర్పంచ్ వల్లపు వెంకన్నతో పాటు మరో 30 కుటుంబాల వారు సోమవారం కాంగ్రెస్ పినపాక నియోజకవర్గ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాయం వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీ కమటం నరేష్, నియోజకవర్గ నాయకుడు బట్టా విజయగాంధి, నాయకులు ముత్తినేని వాసు, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, వేములపల్లి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

4 గంటలకు ప్రచారం నిలిపివేయాలి

మణుగూరుటౌన్: పినపాక నియోజకవర్గంలోని నాయకులు, పార్టీలు ప్రజానీకం నేడు (మంగళవారం) సాయంత్రం 4 గంటలకు ప్రచారం నిలిపివేయాలని మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల నియమావళి ప్రకారం 30న జరిగే ఎన్నికల నేపథ్యంలో 48 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలన్నారు. పినపాక నియోజకవర్గానికి చెందిన వ్యక్తులు కాకుండా ఓటర్లను ప్రభావితం చేసే ఇతర వ్యక్తులు ఉండరాదని, ఇతర నియోజకవర్గాలకు చెందిన వ్యక్తులు నియోజకవర్గంలో ఉంటే ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

భద్రాచలంటౌన్: పట్టణంలోని కూనవరం రోడ్డులోని మానవసేవ వృద్ధాశ్రమంలో సోమవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ 54 సంవత్సరాలు ముగించుకుని 55వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కంపెనీ ప్రతినిధులు ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్.బాబురావు, జి.నర్సింహారావు, వెంకట్, గోపాలరావు, జయాకర్, నరేందర్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పోటాపోటీగా ప్రచారం



దుమ్ముగూడెం: తెల్లం వెంకట్రావుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు, నాయకులు

దమ్మపేట: కారు గుర్తుకు ఓటేసి, తనను గెలిపించాలని కోరుతూ.. అశ్వారావుపేట బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సున్నం నాగమణి, వగ్గెల పూజ, సోయం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని సీతారాంపురం, కొత్త దంతెనం గ్రామాల్లో భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు సోమవారం రోడ్ షో నిర్వహించారు. పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి, కారు గుర్తుకు ఓటు వేయాలి అని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణ మూర్తి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోతుకూరి శ్రీకాంత్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు కొత్త మల్లేశ్వరరావు, శెట్టి మాణిక్యాలరావు, అల్లాడి వంశీ, కొత్త అచ్చుతా రావు, అల్లాడి వినయ్, పిల్లి పుష్పరాజు, నర్సింహారావు, తడికల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: ఎన్నో ఏళ్లుగా సాగులో ఉన్న పోడు భూములకు సీపీఎం పార్టీ చేసిన పోరాటాలతోనే ప్రభుత్వం గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ ఘనత పార్టీదేనని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, ఏపీ రాష్ట్ర నాయకులు వి.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని నందిపాడు నుంచి అశ్వారావుపేట వరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో జరిగిన సభలో వారు మాట్లాడారు. అశ్వారావుపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిట్టల అర్జున్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అన్నవరపు కనకయ్య, కొక్కెరపాటి పుల్లయ్య, లిక్కి బాలరాజు, బి.చిరంజీవి నాయుడు పాల్గొన్నారు.

ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పాలక పక్ష పార్టీలను ఓడించి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న సీపీఎం(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి కోరారు. మండలంలోని నందిపాడు, గాడ్రాల, దిబ్బగూడెంతోపాటు పలు గ్రామాల్లో సోమవారం ఆ పార్టీ అభ్యర్థి కల్లూరి కిషోర్‌ను గెలిపించాలని విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ పాల్వంచ డివిజన్ నాయులు గోగినపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్య, ఎంపీటీసీ సభ్యులు వాసం బుచ్చిరాజు, ధర్మల సీతారాములు, కుంజా అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు



మణుగూరురూరల్: రేగా కాంతారావుకు మద్దతు తెలుపుతున్న దళిత రక్షణ సమితి నాయకులు

మణుగూరురూరల్: ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే, పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. సోమవారం మండల, మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మేనిఫెస్టో తెలంగాణ ప్రజలకు కొండంత భరోసాగా నిలవనుందన్నారు. అన్నారం గ్రామ ప్రచారంలో భాగంగా పలు కుటుంబాలు రేగా సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దళిత రక్షణ సమితి మద్దతు..

తెలంగాణ దళిత రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ సోమవారం రేగా కాంతారావు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా రేగా కాంతారావు ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ దళిత సమితి నాయకులు బాబురావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పడిపూజలో రేగా..

మున్సిపాలిటీ పరిధిలోని పైలట్‌కాలనీ ప్రాంతంలోని కాళీమాత ఆలయంలో అయ్యప్పస్వాములు పడిపూజ మహోత్సవాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

నాయకుల ప్రచారం

గుండాల: పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావును గెలిపించాలని బీఆఆర్ఎస్ నాయకులు గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో సోమవారం ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెల్లం భాస్కర్, మోకాళ్ల వీరస్వామి, ఎస్‌డి.అజ్జు, రవీందర్, వీరన్న, నిట్ట రాములు, గడ్డం రమేష్, టి.రాము తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల కేంద్రంలో వారపు సంతలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిరువ్యాపారులు, సంతకు వచ్చిన ప్రజలను కలిసి అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించి కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీరభద్రం, ఎంపీటీసీ కందుల దుర్గాభవాని, బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, కూరపాటి చలపతిరావు, నాయకులు పాల్గొన్నారు.

నిత్యం అందుబాటులో ఉంటా..



జారె ఆదినారాయణకు హారతి ఇస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు

ములకలపల్లి: ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించానని, తనను గెలిపిస్తే నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి జారె ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో సోమవారం విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని, హస్తంగుర్తుకే ఓటే వేయాలని అభ్యర్థించారు. మహిళలు, అభిమానులు పూలుజల్లుతూ, నృత్యాలు చేస్తూ, హారతులిస్తూ, ఆత్మీయంగా స్వాగతం పలికారు. మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, ఎంపీటీసీలు తాటి తులసి, సున్నం సునిత, సీపీఐ రాష్ట్రసమితి సభ్యుడు నరాటి ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్ నబీసాహెబ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేటేటి నర్సింహారావు, తాండ్ర ప్రభాకర్ రావు, సర్పంచ్‌లు కారం సుధీర్, కీసరి శ్రీను, ములకలపల్లి ఉపసర్పంచ్ శనగపాటి అంజి, సుధాకర్, సొసైటీ మాజీ అధ్యక్షుడు పర్వనేని అమర్‌నాథ్, సొసైటీ డైరెక్టర్ అనుమల సత్యనారాయణ, కరుటూరి కృష్ణ, పువ్వాల మంగపతి, గాడి తిరుపతిరెడ్డి, జైరెడ్డి, శనగపాటి రవి, మేకల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.